ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -7 పేజీలు - 8 వెల - 03/- శనివారం 2 మే 2026



## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

**తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ**

**మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ**

**ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక**

**రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ**

**న్యూఢిల్లీ,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు.

మిగతాది 2లో...





# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రానికి పూర్వ వైభవం**

**విద్యుత్ చార్జీలు పెంచలేదు..ఇకముందు పెంచబోం**

**కృష్ణా జిల్లా పమిడిముక్కలలో 'పేదల సేవ'లో సిఎం బాబు**



**విజయవాడ,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రాభివృద్ధి కోసం రాత్రిపగలు కష్టపడుతున్నామని, పేదల రుణం తీర్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల సంతోషాన్ని చూసి.. కష్టాన్ని మరిచిపోతున్నట్లు చెప్పారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని, ఏపీకి పూర్వవైభవం తీసుకొస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మిగతాది 2లో...




## వడివడిగా పోలవరం

**2027 జూన్ నాటికి పూర్తయ్యేలా కేంద్రం ప్రణాళిక**

**తాజాగా మరో రూ.3,300 కోట్ల నిధుల విడుదలకు అంగీకారం**

**ఢిల్లీలో కేంద్రజలశక్తి కార్యదర్శితో ఎపి సిఎస్ తదితరుల భేటీ**




## 80కిలోమీటర్లు దాటితే దొరికి పోతారు!

**ఏపీలో ప్రైవేట్ బస్సుల ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్**

**ట్రావెల్స్ బస్సులకు గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి**

**జీపీఎస్ ద్వారా బస్సుల వేగాన్ని పర్యవేక్షిస్తున్న రవాణా శాఖ**

**అధికారుల చర్యలతో ట్రాక్‌లోకి వస్తున్న ట్రావెల్స్ యాజమాన్యాలు**



## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

**ఆగివున్న లారీని వేగంగా ఢీకొన్న కారు**

**ఆరుగురు అక్కడికక్కడే మృతి.**

**మృతులంతా యాదగిరిగుట్టు వెళ్లి వస్తుండగా ప్రమాదం**

**హైదరాబాద్,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** శంషాబాద్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. 2లో...

## అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

**అమరావతి పనుల కోసం రూ. 2,400 కోట్ల నిధుల మంజూరు**

**భవనాల అలంకరణకు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మండిపాటు**


**సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపణ**



**అమరావతి మే 01 (రిపబ్లిక్ న్యూస్):** అమరావతి అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర కేబినెట్ దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు చేయడంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు 2లో...

## విశాఖ ఉక్కుకు రూ. 8,097 కోట్లు

### అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!



**ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం**

**రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి**


**విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు**

**న్యూఢిల్లీ,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది. మిగతాది 2లో...

## సమ్మెకాలానికి జీతం

**మూడ్రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మెలో పెట్టిన కేసుల ఎత్తివేత**

**ఆర్టీసీ సంఘాలకు సిఎం రేవంత్ హామీ**



**హైదరాబాద్,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని.. అలాగే, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేస్తామని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల 3 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని, సమ్మె కాలంలో పెట్టిన కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. కార్మిక సంఘాల నేతల అభ్యర్థనపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సమ్మె కాలానికి 3 రోజుల వేతనం ఇచ్చేందుకు, కేసుల ఎత్తివేతకు అంగీకరించారు. ఈ మేరకు సమ్మె కాలంలో వేతనం, మిగతాది 2లో...

## పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

**: మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం...**



**నంద్యాల మే 1( రిపబ్లిక్ న్యూస్) :**ఏపీలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్‌ఆర్సిపి నాయకులను, సోషల్ మీడియా కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులతో వేధిస్తోందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పోలీసు యంత్రాంగాన్ని ప్రభుత్వం తన రాజకీయ అవసరాలకు వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. మిగతా 2లో...

## విద్యాశాఖలో లోకేశ్ మార్క్..

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫలితాలతో వినూత్న ప్రచారానికి శ్రీకారం**

**సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా విద్యార్థుల ఫొటోలతోనే పేపర్ ప్రకటనలు**

**రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్**

**స్కూల్ వస్తువులపై నేతల ఫొటోలు, పార్టీ రంగులు ఉండవన్న మంత్రి**



**అమరావతి మే 01 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ విద్యావ్యవస్థలో నూతన శకానికి నాంది పలుకుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిభను చాటిచెబుతూ, రాజకీయాలకు అతీతంగా విద్యారంగాన్ని తీర్చిదిద్దే మిగతాది 2లో...

# 80కిలోమీటర్లు దాటితే దొరికిపోతారు!



**ఏపీలో ప్రైవేట్ బస్సుల ప్రమాదాలపై ప్రభుత్వం సీరియస్**

**ట్రావెల్స్ బస్సులకు గంటకు 80 కిలోమీటర్ల వేగ పరిమితి**

**అమరావతి మే 01 (రిపబ్లిక్ న్యూస్):** ఏపీలో ఇటీవల జరిగిన వరుస ప్రైవేట్ బస్సు ప్రమాదాలు తీవ్ర విషాదాన్ని నింపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రవాణా శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల అతివేగానికి కళ్లెం వేయడమే లక్ష్యంగా, జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నారు. ఇకపై ఏ ట్రావెల్స్ బస్సు అయినా గంటకు 80 కిలోమీటర్ల వేగాన్ని మించి ప్రయాణించడానికి వీల్లేకుండా నిబంధనలను కఠినతరం చేశారు.రాష్ట్రంలో ఆలిండియా టూరిస్ట్ పర్మిట్ (ఏఐటీపీ) కింద సుమారు 1800 బస్సులు రిజిస్టర్ కాగా, ఇప్పటివరకు 1,660 బస్సులకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అనుసంధానం చేశారు. ఈ టెక్నాలజీ ద్వారా ఏ బస్సు ఎక్కడ, ఎంత వేగంతో ప్రయాణిస్తుందో అధికారులు తమ కంట్రోల్ రూమ్ నుంచే పర్యవేక్షిస్తున్నారు. ఏదైనా బస్సు 80 కిలోమీటర్ల వేగ పరిమితిని ఉల్లంఘించినట్లు జీపీఎస్ ద్వారా నిర్ధారణ అయితే, అధికారులు తక్షణమే ఆ బస్సును సీజ్ చేస్తున్నారు. అనంతరం ఆ బస్సును ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌కు (ఏటీఎస్) తరలించి, దాని స్పీడ్ లిమిట్ పరికరం పనితీరును క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నారు.

ఈ పర్యవేక్షణ కేవలం ఏపీ సరిహద్దులకే పరిమితం కాలేదు. ఉదాహరణకు విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు తెలంగాణలో ప్రయాణిస్తున్నప్పటికీ, దాని వేగాన్ని ఏపీ రవాణా శాఖ అధికారులు ట్రాక్ చేస్తారు. గతంలో మోటారు వాహన చట్టం ప్రకారం బస్సుల్లో స్పీడ్ లిమిట్ పరికరాలు ఉన్నప్పటికీ, చాలా ట్రావెల్స్ యాజమాన్యాలు వాటిని పనిచేయకుండా చేసి అతివేగంతో బస్సులను నడిపేవారు. ఈ సమస్యను అధిగమించడానికే ప్రభుత్వం జీపీఎస్ ట్రాకింగ్‌ను తప్పనిసరి చేసింది.రవాణా శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం బస్సుల కదలికలను గమనిస్తున్నారు. అధికారుల కఠిన వైఖరి, బస్సులను సీజ్ చేస్తుండటంతో ట్రావెల్స్ యాజమాన్యాలు నిబంధనలు పాటించడం మొదలుపెట్టాయి. దీంతో చాలా బస్సులు పరిమిత వేగంతోనే నడుస్తుండటంతో, రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమవుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యాశాఖలో లోకేశ్‌మార్క్...

**మొదటిపేజీ తరువాయి**

లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వివరాలతో ప్రముఖ దినపత్రికల్లో పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

సాధారణంగా ప్రభుత్వ ప్రకటనలంటే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫోటోలు, ప్రభుత్వ నినాదాలతో నిండి ఉంటాయి. కానీ, ఈ ప్రకటనలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. వీటిలో ఎక్కడా సీఎం చంద్రబాబు నాయుడు గానీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఫోటోలు గానీ కనిపించవు. కేవలం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల ఫోటోలు, వారు చదివిన ప్రభుత్వ పాఠశాలల వివరాలను మాత్రమే ప్రముఖంగా ప్రచురించారు. "ప్రభుత్వ విద్యాలయాలు సగర్వంగా నిలబడి" అనే ఆత్మవిశ్వాసం మినహా ఎలాంటి రాజకీయ ప్రచార ఆర్భాటాలకు తావివ్వలేదు. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రతిభకే అసలైన గుర్తింపు ఇస్తున్నామనే స్పష్టమైన సందేశాన్ని ప్రభుత్వం పంపింది.

**రాజకీయాలకు దూరం.. మహనీయులకు దగ్గర**

విద్యా రంగాన్ని రాజకీయ రంగులకు దూరంగా ఉంచాలనేది తన ప్రధాన లక్ష్యమని మంత్రి లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే స్పష్టం చేస్తున్నారు. ఈ ఆలోచనకు అనుగుణంగానే ప్రభుత్వ పథకాలకు మహనీయుల పేర్లు పెడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' అని, విద్యార్థులకు మార్గనిర్దేశం చేసే కార్యక్రమానికి 'డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని నామకరణం చేశారు. అదేవిధంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి స్ఫూర్తిప్రదాతల పేర్లను ఇతర పథకాలకు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

అంతేగాక విద్యార్థులకు అందించే పుస్తకాలు, దుస్తువులు, ఇతర వస్తువులపై ముఖ్యమంత్రి, మంత్రుల ఫోటోలు గానీ, కూటమి ప్రభుత్వ రంగులు గానీ ముద్రించవద్దని లోకేశ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారదర్శకత, జవాబుదారీతనం లక్ష్యంగా విద్యాశాఖను నడపాలని ఆయన భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా "అమ్మలా శిక్షణ, నాన్నలా రక్షణ" అందిస్తామని, తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఈ ప్రకటనల ద్వారా తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ చర్యల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాలను నిలపాలన్న మంత్రి లోకేశ్ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు

**మొదటిపేజీ తరువాయి**

శుక్రవారం నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుత పరిస్థితులు, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన విమర్శలు సంచలనంగా మారాయి.

మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ...జనవరి 31న జరిగిన ఒక ఘటనపై తనపై ఏకంగా 32 కేసులు నమోదు చేశారని, తాజాగా పులివెందుల, వేంపల్లిలో మరిన్ని కేసులు పెట్టారని అంబటి తెలిపారు. వైసిపి మీడియా ఇన్చార్జి పూడి శ్రీహరి విషయంలో కోర్టు బెయిల్ ఇచ్చినా, మళ్లీ ఇతర ప్రాంతాల్లో అరెస్టులు చూపిస్తూ మానసిక హింసకు గురిచేస్తున్నారని ఆరోపించారు. "ప్రభుత్వాలు శాశ్వతం కాదు.. పోలీసు అధికారులు కొందరు రాజకీయ నాయకులకు అనుకూలంగా వ్యవహరించడం మానుకోవాలి. చట్టవ్యతిరేక పనులకు పోలీసులను ఉపయోగించడం సరికాదు," అని ఆయన పోలీసులను హెచ్చరించారు. భవిష్యత్తులో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వస్తుందని, అప్పుడు చట్టపరమైన పరిణామాలు ఉంటాయని సూచించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని, జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం, ప్రతిపక్షాలపై కక్ష సాధింపునకే ప్రాధాన్యత ఇస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యం చెందిందన్నారు.

రాష్ట్రంలో నెలకొన్న ఇంధన కొరతకు చంద్రబాబు, లోకేష్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అంబటి రాంబాబు విమర్శించారు. హోల్‌సేల్ వ్యాపారులకు, కాంట్రాక్టర్లకు రిటైల్ బంకుల్లో ఇంధనం ఇవ్వాలని ప్రభుత్వం జీవో ఇవ్వడం వల్లే సాధారణ ప్రజలకు కొరత ఏర్పడిందని అన్నారు.ఈ జీవోను కేంద్ర ప్రభుత్వం కూడా తప్పుబట్టిందని, కేవలం కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకే ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకుందని ఆరోపించారు. "చంద్రబాబు నాయుడు లేదా నారా లోకేష్ జన్మలో అమరావతి పూర్తి కాదు. ఎన్ని జన్మలెత్తినా అది సాధ్యం కాని పని. అమరావతి పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజలు గమనిస్తున్నారని అమరావతి రాజధాని నిర్మాణంపై అంబటి సంచలన వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సమయంలో ప్రజలను దేవుళ్లుగా కొలిచే వారు, గెలిచిన తర్వాత కాంట్రాక్టర్ల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కక్ష సాధింపు చర్యలు మానుకొని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన హితవు పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నదని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులు మరియు సంక్షేమ పథకాలు తామే చేశామని చెబుతూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. అదానీ డేటా సెంటర్ యొక్క పేరు మార్చి గూగుల్ సెంటర్ ప్రారంభిస్తున్నామని చెప్పడం గమనించాలన్నారు. అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, ఆ కంపెనీ సంబంధిత మాటలు మాట్లాడాలని, ఐతే ఈ కూటమి నేతలు నారా లోకేష్ అసందర్భ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 2 సంవత్సరాలు పూర్తి ఐనా ప్రజలకు చేసిన మంచి ఏమీలేదని, కేవలం వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ఒకటవ తేదీ వస్తే అంతా హడావుడి చేస్తూ కెమెరాల మధ్య డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తను హైదరాబాద్ నిర్మించానని చెబుతుంటే ఆయన తనయుడు లోకేష్ అమ్మఒడి పథకం తన మదిలో మెదిలిన పథకం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వీరు ప్రజలకు చెప్పినవి అనేకం, చేసేవి శూన్యం అని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు ప్రశ్నించే సరికి రాష్ట్రంలో ఎదో ఒక చోట వైసిపి నేతలపై దాడులు కేసులు నమోదు చేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎల్లప్పుడూ కాలం మీవైపు ఉండదు, మళ్లీ గాలి మారుతుందని నూటికి నూరు శాతం మావైపు ఉంటుంది, మూడు సంవత్సరాల తర్వాత వైసీపీ అధికారంలోకి వస్తుంది అపుడు టీడీపీ నేతల పరిస్థితి ఎలావుంటుందో ఒక్కసారి గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గ్రామాల్లో ఒకరిపై ఒకరికి చిచ్చులు పెడుతున్నారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు.

# విశాఖ ఉక్కుకు రూ. 8,097 కోట్లు

**మొదటిపేజీ తరువాయి**

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

# సమ్మెకాలానికి జీతం

**మొదటిపేజీ తరువాయి**

కేసుల ఎత్తివేతకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులను ఆదేశించారు. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపించినందుకు సీఎంకి

కార్మిక సంఘాల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఇటీవల తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. మూడు రోజుల పాటు సమ్మె చేశారు. దీంతో రంగంలోకి దిగిన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపింది. చర్చలు సఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె విరమించారు.

## అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

**మొదటిపేజీ తరువాయి**

కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయని, ఇవి కేవలం చంద్రబాబు గారి 'సంపద సృష్టి' కోసమే తప్ప ప్రజల కోసం కాదని ఆయన ఆరోపించారు. సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ వంటి పనుల కోసం రూ. 2,400 కోట్లకు పైగా కేటాయించడమేంటని సజ్జల విస్మయం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కేవలం భవనాల అలంకరణకే ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.

ఒకవైపు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు నిధులు లేవని చెబుతూ వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వం, మరోవైపు రాజధాని భవనాల కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అమరావతిని 'భ్రమరావతి'గా అభివర్ణిస్తూ, చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం కృష్ణా నదిలా నిధులను అక్కడికి మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వడివడిగా పోలవరం

**2027 జూన్ నాటికి పూర్తయ్యేలా కేంద్రం ప్రణాళిక**

**తాజాగా మరో రూ.3,300 కోట్ల నిధుల విడుదలకు అంగీకారం**

**ఢిల్లీలో కేంద్రజలశక్తి కార్యదర్శితో ఎపి సిఎస్ తదితరుల భేటీ**

**న్యూఢిల్లీ,మే 01 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వరప్రదాయిని, జీవనాడి అయిన పోలవరం బహుళార్థసాధక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టు నిర్మాణ గడువును 2027 జూన్ నాటికి ఖరారు చేయడంతో పాటు, నిధుల కొరత లేకుండా భారీ కేటాయింపులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర జలశక్తి శాఖ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఇప్పటికే రూ.2,300 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, తాజాగా మరో రూ.3,300 కోట్ల అదనపు నిధుల మంజూరుకు అంగీకరించింది. ఈ నిధులను వచ్చే సెప్టెంబర్ నాటికి విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనివల్ల ప్రాజెక్టు పనులతో పాటు పునరావాస కార్యక్రమాలు వేగవంతం కానున్నాయి.ప్రాజెక్టు పురోగతిపై శుక్రవారం న్యూఢిల్లీలో కీలక సమావేశం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, జల వనరుల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు , ఇతర ఉన్నతాధికారులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు , ముంపు ప్రభావంపై సుదీర్ఘంగా చర్చించారు. పోలవరం ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తుతో, 194.6 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించేలా తదుపరి కార్యాచరణను కార్యదర్శి కాంతారావు నిర్దేశిరచారు. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రెండో దశ భూసేకరణ , పునరావాస ప్యాకేజీ అమలుపై కూడా అధికారులు ఒక స్పష్టమైన ప్రణాళికను సిద్ధం చేశారు. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు స్వయంగా పోలవరం ప్రాజెక్టు ప్రాంతాలు , ముంపు గ్రామాల్లో పర్యటించారు. పనుల వేగాన్ని, బాధితులకు అందుతున్న పునరావాస సేవలను ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ మద్దతుతో, దశాబ్దాల నాటి ఆంధ్రుల కల 2027 జూన్ నాటికి సాకారం కానుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# స్కిల్ సెంటర్లుగా లేబర్ అడ్డాలు

**మొదటిపేజీ తరువాయి**

పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. పింఛన్ల పంపిణీని భారంగా భావించట్లేదు.. బాధ్యతగా భావిస్తున్నామని చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వట్లేదు. కార్మికుల కోసం లేబర్ అడ్డా నిర్మాణాలు చేపడుతున్నాం. లేబర్ అడ్డాలు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మారాలి. పని ఉంటే పనికెళ్తారు.. లేని రోజు లేబర్ అడ్డాల్లో నైపుణ్యం పెంచుకుంటారు. తొలి దశలో లేబర్ అడ్డాలు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ప్రస్తుతం మళ్లీ వెయ్యి కోట్లతో పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. 2027లో గోదావరి పుష్కరాల్లోపు పోలవరం పూర్తి చేస్తాం. ఆ తర్వాత కృష్ణా నదికి అనుసంధానిస్తాం. డిసెంబర్ నాటికి బందర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. హైదరాబాద్-మచిలీపట్నం హైవే ఎక్స్‌ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోంది. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. ఇప్పటి వరకు పెంచలేదు. ఎన్నికలయ్యే వరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నానని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం విధించిన ట్రూఅప్ ఛార్జీలను ట్రూడౌన్ చేశాం. గత ప్రభుత్వం 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని విమర్శించారు. ఇకపై ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యే పనితీరు గురించి ప్రజలనే అడుగుతా. ఎమ్మెల్యే పనితీరు సరిగా లేకుంటే.. వారికి ఇంకొక ఛాన్స్ ఉండదు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలులో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. శ్రీసిటీ, తిరుపతి, అమరావతిలో ఈఎస్ఐ ఆస్పత్రులు తీసుకొస్తాం. అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మా లక్ష్యం. నేర ప్రవృత్తి వ్యక్తులు రాజకీయాలకు పనికిరారు. వైకాపా అధినేతకు మానసిక సమస్య ఉంది. ఒకసారి అవకాశమిస్తే అందర్నీ మోసం, నాశనం చేశారు. ప్రజావేదికను నిర్మిస్తే.. రెండు గంటల్లో కూల్చేశారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారు. అమరావతిని శ్మశానం అని ప్రచారం చేశారు. పోలవరం పూర్తయి ఉంటే.. రైతులు బంగారం పండించేవారు. నీటి ఎద్దడి ఉండేది కాదు. గొడ్డలి పార్టీకి మద్దతిచ్చేవారు ఒకసారి ఆలోచించుకోండి. బాబాయిని హత్య చేసి గుండెపోటు అన్నారు. మరుసటి రోజు నా చేతిలో కత్తి పెట్టి.. నారాసుర రక్త చరిత్ర అని 'సాక్షి'లో రాశారు. విపక్షంలో ఉండేది వైకాపా కాదు.. గొడ్డలి పార్టీ అని చంద్రబాబు అన్నారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీ కాదని.. కోడికత్తి, గొడ్డలి పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. జగన్‌కు మానసిక సమస్య ఉందని సెటైర్లు గుప్పించారు. ప్రజలు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని నాశనం చేశారని.. అలా చేయడమే ఆయనకు అలవాటుగా మారిందని విమర్శించారు. ఆయన మానసిక పరిస్థితి అందరినీ మోసం చేయడమేనని.. ఆ తర్వాత మాట మార్చడమే పనిగా పెట్టుకున్నారని ఆక్షేపించారు.

2019లో అధికారంలోకి వచ్చిన తొలి సమావేశంలోనే ప్రజావేదికను కూల్చేశారని ధ్వజమెత్తారు. రెండేళ్లు కష్టపడి కడితే.. రెండు గంటల్లోనే దానిని కూల్చేశారని మండిపడ్డారు. అమరావతి రాజధాని కావడంతో స్థానిక రైతుల దశా దిశ మారిపోయిందని చెప్పుకొచ్చారు. విశాఖపట్నం తర్వాత అభివృద్ధి, ఆదాయంలో ముందుండేది కృష్ణా జిల్లా అని పేర్కొన్నారు. కార్మికుల కోసం అత్యాధునిక పనిముట్లతో తొలి దశలో 15 నగరాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను నిర్మిస్తామని ఉద్ఘాటించారు.

తొలి దశలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు విజయవంతమైతే.. మిగిలిన ప్రాంతాలకు విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. తానూ రైతు కుటుంబం నుంచే వచ్చానని.. వారి కష్టం తనకు తెలుసునని ప్రస్తావించారు. జగన్ హయాంలో ప్రజలు, నేతలు బయట తిరిగే పరిస్థితి లేదని పేర్కొన్నారు.ఏపీలో ప్రజలందరికీ మరో స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన ఘనత ఎన్డీఏదేనని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రతి సమావేశంలో ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజలనే అడుగుతానని అన్నారు. ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకుంటే.. వారికి మరోసారి సీటు ఇచ్చే ఛాన్స్ ఉండదని స్పష్టం చేశారు. పోలవరం కోసం కష్టపడి తాము 70 శాతానికి పైగా పనులు పూర్తి చేశామని.. అలాంటి ప్రాజెక్టును నాశనం చేసి.. జగన్ హయాంలో ఆ పనులు నిలిపివేశారని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు.

## ఔటర్ రింగ్‌రోడ్డుపై ఘోర ప్రమాదం

**(మొదటి పేజి తరువాయి)**

లారీ వెనుక భాగంలో కారు ఇరుక్కుపోయి, నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకోగానే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన కారును యంత్రాల సహాయంతో బయటకు తీసారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ 16వ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదానికి గురైన కారు నెంబర్ ఆధారంగా వివరాలు సేకరిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాదగిరిగుట్ట వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు వివరించారు. మృతదేహాలను అతికష్టం మీద వాహనం నుంచి వెలికి తీశారు. ప్రమాద సమయంలో కారులో ఏడుగురు ఉన్నారు. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. మృతులంతా సిరిసిల్లకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వీరంతా యాదగిరిగుట్ట వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల నాగరాజు.

**పాములపాడు మే-1 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, యూనిటీ ఇన్చార్జి ఎస్.ఆదిరెడ్డి, మిట్టకందాల గ్రామంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల.నాగరాజు లు సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి పాల్గొని, లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల.నాగరాజు లు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, విదంతులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, తదితరులకు ప్రభుత్వం



అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వారికి ఆర్థికంగా, వారి జీవన ఉపాధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వం ముఖ్య లక్షణం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్య & ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సారాధ్యంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల సహకారంతో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరము మా కృషి కొనసాగుతుందన్నారు. త్వరలో కొత్త పెన్షన్లు కూడా వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టకందాల వీఆర్వో-ముర్తుజా, టిడిపి 205వ బూత్ ఇన్చార్జి లింగాల శివరాముడు, నాయకులు వి.వెంకటేశ్వర్లు, సచివాలయాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ





**దేవనకొండ మే 1 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** ఆస్పరి మండలం బిల్లెకల్లు గ్రామంలో వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది.ఈడిగ పెద్ద వీరేష్ గౌడ్ కుమారుని వివాహానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు.నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వివాహ బంధం పరస్పర గౌరవం, ప్రేమతో కొనసాగాలని సూచించారు.అదేవిధంగా, నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని మధు ఫంక్షన్ హాల్‌లో మరో వివాహ వేడుక నిర్వహించబడింది.లైన్ మెన్ ధనుంజయ్ గౌడ్ మరియు సావిత్రి దంపతుల కుమారుని వివాహానికి బొజ్జమ్మ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కూడా ఆమె ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి జీవితాలు సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ రెండు కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.పండుగ వాతావరణంలో వేడుకలు సందడిగా సాగాయి.బొజ్జమ్మ హాజరుతో కార్యక్రమాలకు మరింత గౌరవం ఏర్పడింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబ విలువలను కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు.సమాజంలో ఐక్యత పెంపొందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమవుతూ వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం తనకు సంతోషంగా ఉందని తెలిపారు.వధూవరుల తల్లిదండ్రులు, బంధువులు బొజ్జమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.మొత్తంగా ఈ వివాహ వేడుకలు ఉత్సాహభరితంగా, ఆనందకరంగా ముగిశాయి.

# మే డే స్ఫూర్తితో కార్మిక ఉద్యమం..

## కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్మిస్తాం..

## దేవనకొండ ఏఐటియుసి ఆధ్వర్యంలో 140 వ మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహణ..





**దేవనకొండ మే 1 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాటాలు కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏం. నరసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం 140 మే డే సందర్భంగా దేవనకొండలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి నాయకులు అబ్బాస్ అధ్యక్షతన దేవనకొండ బస్టాండ్ ఆటో స్టాండ్ నందు మరియు కుంకునూరు క్రాస్ రోడ్ టర్నింగ్ నందు ఏఐటియుసి ఎర్రజెండాను ముందుగా ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎం. నరసరావు ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1886వ సంవత్సరంలో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు వెట్టి చాకిరి చేయిస్తూ కార్మికులతో ఫ్యాక్టరీలలో 16 గంటలు పని చేయడం వల్ల దానికి వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికుల చేపట్టినటువంటి నిరసనలో జరిగినటువంటి కాల్పులలో పలువురు కార్మికులు చనిపోవడం వల్ల నిరసనలు ఉధృతమై అనంతరం కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ పోరాటం ప్రపంచంలోనే మొట్టమొదటి కార్మిక పోరాటంగా భావించి నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా మేడే నిర్వహించుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.
నేడు భారతదేశంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు రాజ్యమేలుతున్నాయని 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి కార్మికుల హక్కులను కాల రాసే ప్రయత్నం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే పని గంటలను పెంచడం కార్మికులకు హక్కులు లేకుండా చేయడం యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చేసేటువంటి కుట్రలు నేడు కార్మిక వర్గంపై మోడీ ప్రభుత్వం చేస్తున్నదన్నారు.రాష్ట్రంలో మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా ప్రభుత్వం మద్దతు తెలుపుతూ తీవ్ర అన్యాయం చేస్తున్నదన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్నటువంటి కార్మిక హక్కులని కూడా విస్మరిస్తూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్తంగా పోరాటాలకు ప్రతి ఒక్క కార్మికుడు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. . ఈ కార్యక్రమంలో.. సిపిఐ నాయకులు శేఖర్ ,రామంజి, నరేష్, ఆటో యూనియన్ నాయకులు రాజన్న, మురళి, రామదాసు, తిక్కయ్య, శంకరయ్య, రంగస్వామి, శేఖర్ హమాలీ యూనియన్ నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

# భారీ లాభాల పేరుతో సైబర్ నేరగాళ్ల బెట్టింగ్ మోసాలు

## "క్రిక్‌బజ్ బెట్" ముసుగులో మోసాలకు తెర

## వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దు : ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరిక




**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
జిల్లాలో "క్రిక్‌బజ్ బెట్" వంటి పేర్లతో నకిలీ ఆన్‌లైన్ బెట్టింగ్ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌ల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ తెలిపారు.
శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో, ఇటువంటి నకిలీ ప్లాట్‌ఫారమ్‌లు భారీ లాభాలు, ఆకర్షణీయమైన బోనస్‌లు, క్యాష్ రివార్డులు ఇస్తామని ప్రలోభపెట్టి ప్రజల నుంచి డబ్బులు డిపాజిట్ చేయించుకునే ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, ఓటిపి లు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు.ఆన్‌లైన్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా యువత ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఏదైనా అనుమానాస్పద వెబ్‌సైట్లు లేదా యాప్‌ల గురించి సమాచారం ఉన్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీసులకు తెలియజేయాలని కోరారు.అదనంగా, జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 లేదా www.cybercrime.gov.in` వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని ఎస్పీ తెలిపారు.

# హక్కుల పరిరక్షణ కొరకు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు..

**దేవనకొండ మే 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
హక్కుల పరిరక్షణ కొరకు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ పేర్కొన్నారు....
140 వ మేడే ను పురస్కరించుకుని సిఐటియు ఆధ్వర్యంలో దేవనకొండ మండల కేంద్రంలో జరిగిన మే డే ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో మూడు చోట్ల అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు స్థానిక సీఐటీయూ కార్యాలయం దగ్గర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ బస్టాండ్ నందు సిఐటియు మండల ఉపాధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి ఆటో స్టాండ్ నందు సిఐటియు సీనియర్ నాయకులు నాగేష్ ఎర్రజెండాలను ఎగురవేశారు
దేవనకొండ మండల కేంద్రంలో శుక్రవారం నాడు 140వ మేడే వేడుకలు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీర శేఖర్ మాట్లాడుతూ 140 ఏళ్ల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని విధానం పనికి తగ్గ వేతనం తమ హక్కుల కొరకు జరిగిన కార్మిక పోరాటంలో కార్మికుల బలి దానాలతో హక్కులు కల్పించబడ్డాయని ప్రస్తుతం హక్కులను రక్షించుకోవడానికి మరొక పోరాటానికి కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. నేటి పాలకుల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక నిరంకుశ విధానాలు కార్మిక వర్గాన్ని అణచివేసే ధోరణి కనపడుతుందని పేర్కొన్నారు ,నాటి బ్రిటిష్ వలస పాలకులు కార్మిక తిరుగుబాటుకు తలొగ్గి హక్కులు కట్టబెడితే నేటి స్వతంత్ర భారతావనిలో




పెట్టుబడులు,అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానాలతో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను నేటి పాలకులు కాలరాయడం అత్యంత దుర్మార్గం అన్నారు. పాలకుల కార్పొరేట్ అవినీతి రాజకీయాలతో దేశంలో నానాటికి కార్మికుల హక్కులు తీసికట్టు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు కార్మికులపై అణచివేత విధానాలు కొనసాగితే కార్మిక వర్గ తిరుగుబాటు తప్పదన్న విషయాన్ని పాలకులు తెలుసుకోవాలని ఇందుకు రైతు వ్యతిరేక నల్ల చట్టాల పై ఢిల్లీ పరిసర ప్రాంతాలలో నెలల తరబడి సాగిన చారిత్రాత్మక రైతుల తిరుగుబాటు ఉద్యమం అదేవిధంగా ఇటీవల కాలంలో దేశ రాజధాని సమీపంలో గల గురుగామ్,నోయిడా తదితర ప్రాంతాలలో ఉప్పెనలా ఎగసి పడిన కార్మిక తిరుగుబాటు ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. కార్మికులు ప్రజలను సహనాన్ని ప్రభుత్వాలు పరీక్షించకూడదని పేర్కొన్నారు కార్మికులు మనుగడ సాగించాలంటే కార్మిక హక్కులు కాలరాసే లేబర్ కోడ్ ల



రద్దు తప్ప మరో మార్గం లేదన్నారు. 8 గంటల పనిదినం, పనికి తగ్గ వేతనం, హక్కుల కొరకు కోసమే జరిగిన పోరాటం స్ఫూర్తితో కార్మిక వర్గం ఇచ్చిన రాజకీయాలు కార్పొరేట్ అవినీతి మత రాజకీయాల వ్యతిరేకంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుని పై ఉన్నదని అందుకు పోరాటమే మార్గమని శ్రమజీవులు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని స్పష్టం ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అమలు వర్కర్ యూనియన్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ నాయకులు మరియు హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర ఆయా సంఘాల నాయకులు రంగన్న,బలరాముడు ,రాముడు, చిన రాయుడు, రాజు, రామాంజనేయులు ,మంగమ్మ లక్ష్మీదేవి , మాభూన్నీ శ్రీదేవి వరలక్ష్మి, వనిత ,సరోజా, లక్ష్మీదేవి, డివైఎఫ్ఐ నాగేంద్ర, ఆటో కార్మికులు వెంకటేష్, బ్రహ్మయ్య, మస్తాన్,పాండు, గ్రామపంచాయతీ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కనకదిన్నెలో విద్యార్థిని మృతి ఘటనపై అధికారుల పరామర్శ

**దేవనకొండ మే 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :-**
కనకదిన్నె గ్రామంలో 10వ తరగతి విద్యార్థిని అవంతి మృతి ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.ఈ ఘటనపైవిద్యాశాఖ అధికారులు స్పందించారు.జిల్లా విద్యా అధికారి (డీఈఓ) ఈ విషయాన్ని గమనించారు.దేవనకొండ ఎంఈఓ ఉస్మాన్ బాషా వివరాలు సేకరించారు.హెచ్ఎం మరియు క్యాంప్ క్లర్క్ కూడా కార్యక్రమంలో పాల్గొననున్నారు.11:00 గంటలకు అధికారులు గ్రామాన్ని సందర్శించనున్నారు.



బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా పరామర్శించనున్నారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిస్థితిని అర్థం చేసుకోనున్నారు.ఘటనకు దారితీసిన కారణాలను తెలుసుకోనున్నారు.స్థానిక ప్రజలు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.విద్యార్థుల భద్రతపై చర్చ జరుగుతోంది.ఈ ఘటనపై పూర్తి నివేదిక సిద్ధం చేయను న్నారు.అధికారులు తగిన చర్యలుతీసుకుంటామనితెలిపారు.కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.డీఈఓ రూ. 5,000 నగదు అందజేశారు.ప్రభుత్వం తరఫున మరింత సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని చెప్పారు.స్థానికులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# మొక్కజొన్న రైతులకు కూడా డబ్బులు ఇప్పించగలరని పాణ్యం ఎమ్మెల్యే పోలీస్ వాళ్ళని కోరుకుంటున్న రైతులు

**ఓర్వకల్లు ప్రతినిధి, మే01,(రిపబ్లిక్ న్యూస్)**
కాల్వబుగ్గ దేవస్థానం నందు దేవుని ఆభరణాలు అపహరించిన దొంగలను నెల రోజుల్లో పట్టుకుని ఆభరణాలను రికవరీ చేసిన పోలీసు అధికారులు దొంగలను చేయించి రిమాండ్ కు పంపించారు ఇది మంచి విషయం అయితే బ్రాహ్మణ పల్లె కాల్వ మరియు పిన్నాపురం రైతులు గత ఐదు నెలల నుంచి మూడు గ్రామాల రైతుల మొక్కజొన్నల డబ్బులు 2100 రూపాయలకు కొన్ని పది రోజుల్లో డబ్బులు కడతామని రైతులకు నమ్మించి మోసం చేశారు, నెలరోజులు గడిచిన కూడా మొక్కజొన్నలు కొన్న కమిషన్ ఏజెంట్ మరియు బేతంచర్ల భాష అలాగే కర్నూలు నాగమ్మ వీళ్లు మా మూడు గ్రామాల నుండి రైతుల పంటను మొక్కజొన్నలు కోనడం జరిగింది డబ్బులు పది రోజులకు ఇస్తామన్నారు ఒక నెల గడిచిన డబ్బులు ఇవ్వకపోగా రైతులను బెదిరించారు, అయితే బ్రాహ్మణ పల్లె కాల్వ మరియు పిన్నాపురం రైతులు ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ను ఆశ్రయించారు అక్కడ ఉండే పోలీసు అధికారులు ఒక పది రోజులు తిప్పుకొని డబ్బులు ఇప్పిస్తామని చెప్పారు పోలీసుల మాటను కూడా రైతుల నుంచి మొక్కజొన్న కొన్న దళారులు ఈ మోసం చేసిన దొంగలు లెక్క చేయలేదు సరే అని ఎస్పీ ఆఫీసు కలెక్టర్ ఆఫీస్ తాలూకా సిఐ ని మూడు గ్రామాల రైతులు కలిశారు, అయినా ఐదు నెలలు గడిచిన వాళ్ల దగ్గర డబ్బులు రావట్లేదు పిన్నాపురం కాల్వ మరియు బ్రాహ్మణపల్లి రైతులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లి అడగడం జరిగింది,దొంగలను మరియు మూడు గ్రామాల రైతులను పిలిపించి మాట్లాడారు వారం రోజుల్లో డబ్బులు కట్టాలని వాళ్ళకు ఆదేశించారు అయితే ఏ మహానుభావులు ఆ దొంగలను బెదిరించారో తెలియదు గాని ఆ దొంగలను దగ్గరికి రానీయకుండా చేశారు, కాటసాని రాంభూపాల్ రెడ్డి దగ్గరికి పోయినందుకే మీకు డబ్బులు రావడం లేదు అని కొంతమంది నాయకులు చెప్పడం జరుగుతుంది,లేదంటే ఈపాటికి మీకుడబ్బులు వచ్చేవి అని తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దగ్గరికి పోయినేది గత 20 రోజుల క్రిందట పోలీసుల దగ్గరికి మరియు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి దగ్గరికి గత నాలుగు నెలలుగా తిరుగుతున్నారు రైతులు కాని యెలాటి ఫలితం లేదు మీరు కాటసాని రాంభూపాల్ రెడ్డి దగ్గరికి వెళ్లారు కాబట్టి మీకు డబ్బులు రావడం లేదు అని కొంతమంది నాయకులు ప్రచారం చేస్తున్నారు, కానీ రైతులని మనసులో పెట్టుకొని ఒకసారి ఆలోచించాలని రైతులు కోరుతున్నారు,


# లబ్దిదారులకు స్వయంగా పింఛన్లు అందజేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ

## సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు : రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ మే 1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
దేవనకొండ మండలం ఓబులాపురం గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ళ బొజ్జమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లను లబ్దిదారులకు స్వయంగా అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు.పింఛన్లు



సమయానికి అందించడం ద్వారా పేద, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని బొజ్జమ్మ తెలిపారు. ప్రతి అర్హుడికి పింఛన్ అందేలా అధికారులు కృషి చేయాలని ఆమె సూచించారు.గ్రామస్థులతో మాట్లాడిన ఆమె, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయనిఅన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పింఛన్లు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# అన్న క్యాంటీన్ల వద్ద శీతలీకరణ చర్యలు

**వేసవి తీవ్రతకు ఉపశమనం గ్రీన్ షెడ్లు, థర్మల్ కూల్ పెయింటింగ్ ఏర్పాటు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నగరంలోని ఆరు అన్న క్యాంటీన్ల వద్ద శీతలీకరణ చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం చెక్‌పోస్ట్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్యాంటీన్లకు వచ్చే ప్రజలు ఎండ వేడిమి నుంచి ఇబ్బంది పడకుండా క్యాంటీన్ల ముందు గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా భవనాలపై ఉష్ణోగ్రతను తగ్గించే థర్మల్ కూల్ పెయింటింగ్ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. క్యాంటీన్లలో స్వచ్ఛతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, రోజువారీగా శుభ్రత పనులు నిర్వహించడంతో పాటు నోడల్ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై వెంటనే స్పందన
## కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరణ - కొన్నింటికి తక్షణ పరిష్కారం- మిగిలిన వాటికి త్వరిత చర్యల హామీ**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)** కోడుమూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి శుక్రవారం తన నివాసంలో గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ వినతులను సమర్పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించారు. కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి వెంటనే పరిష్కారం అందించగా, మరికొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి గ్రీవెన్స్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# శకునాల లో చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవంలో పూజలు నిర్వహించిన కాటసాని రామభూపాల్ రెడ్డి

**ఓర్వకల్లు ప్రతినిధి, మే01,(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా వైయస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, ప్రాంత ప్రజల సుఖసంతోషాలు, శాంతి సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బీరం శివరాం పుల్లారెడ్డి, కె.శివారెడ్డి, కె.సాంబ శివారెడ్డి ,కర్ణం శ్రీకాంత్, నాగర్జున గౌడ్ ,దామోదర్ గౌడ్ ,బోయ జనార్ధన్ , టైలర్ తిరుపాలు స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







# శకునాల గ్రామంలో శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి రథోత్సవముకలో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే




**ఓర్వకల్ ప్రతినిధి, మే01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలం శకునాల గ్రామంలో శ్రీదేవి భూదేవి చెన్నకేశవ స్వామి రథోత్సవముకు ముఖ్య అతిథిగా పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఎమ్మెల్యే రథోసమ్మకు టెంకాయ కొట్టి తీరును లాగిన ఎమ్మెల్యే మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

# చెట్టు మొక్కలతో పెళ్లి ఆహ్వానం

**మెట్టుపల్లి గ్రామంలో వినూత్న ప్రయత్నం**

**అవుకు మే 01 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లి గ్రామంలో ఒక వినూత్నమైన మరియు పర్యావరణ హిత కార్యక్రమం చోటుచేసుకుంది. తన సోదరుడి వివాహానికి ఆహ్వాన పత్రికలు ముద్రించకుండా, పెళ్లి కుమారుడు తన సోదరుడు గణేష్ రెడ్డి ఒక మంచి ఆలోచనతో చెట్టు మొక్కలను ఆహ్వాన పత్రికలుగా ఉపయోగించారుఈ కార్యక్రమంలో భాగంగా బంధుమిత్రులు, గ్రామ ప్రజలకు చెట్టు మొక్కలను అందజేసి, వాటిని స్వీకరించడం ద్వారా వివాహ వేడుకకు ఆహ్వానం తెలిపినట్లుగా భావించారు. ఈ విధానం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా ఒక మంచి సందేశం ఇచ్చారు. ఈ ఆలోచనను చూసిన గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు అందరూ అనుసరించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చెట్లు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటంలో ఇది ఒక మంచి ఆరంభమని పేర్కొన్నారు. ఈ వినూత్న కార్యక్రమం గ్రామంలో ఒక మంచి సందేశాన్ని అందించి, పర్యావరణంపై అవగాహన పెంచడంలో సహాయపడుతున్నట్లుగా గణేష్ రెడ్డి తెలిపారు



# కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి... పోరాడి సాధించిన రోజు ఈ "మే డే" కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు...

**టిఎనియ్యూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, అడ్వకేట్**

**పత్తికొండ మే 1 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-**
మేడే కార్యక్రమాన్ని పురస్కరించుకొని నగరంలో టిఎనియ్యూసి జిల్లా అధ్యక్షుడు నరసింహులు అధ్యక్షులు జరిగినటువంటి మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ... యావత్ ప్రపంచ కార్మికులకు స్ఫూర్తినిస్తూ... వేసిన ముందడుగే మే డే. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా ఆమెరికా, యూరప్ దేశాలలో అనేక భారీ పరిశ్రమలు స్థాపించారు. ఈ పరిశ్రమల్లో పనిచేసేందుకు అసంఖ్యాకంగా కార్మికుల అవసరం ఏర్పడింది. దీనితో ఉత్పత్తిరంగంలో పెట్టుబడిదారులు కార్మికులు అని రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పెట్టుబడిదారులు అధిక లాభాలకోసం కార్మికుల శ్రమను విచక్షణా రహితంగా దోచుకోవడం ప్రారంభించారు. కార్మికులతో కనీసం రోజుకు 16 గంటల నుండి 20 గంటలు పనిచేయించేవారు. పైగా పనిచేసే కర్మాగారాలలో సరియైన గాలి, వెలుతురు ఉండేవికావు. దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారు. కార్మికులు వారి శ్రమను మరచిపోవడానికి పాటలుపాడినా, విశ్రాంతి తీసుకున్నా యాజమానులు కోపోద్రిక్తులై ధిక్కార నేరం క్రింద జరిమానా విధించేవారు. ఈ దారుణ చర్యల నేపథ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటుధోరణి మొదలైంది. కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభించారు. 1764-1800 మధ్య బ్రిటన్‌లోనూ, ఆ తరువాత యూరప్‌లోనూ, ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగింది. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో చైతన్యవంతులైన కార్మికులు 1806లో మెకానిక్స్ యూనియన్ పేరిట తొలి కార్మిక సంఘాన్ని స్థాపించుకొన్నారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని (ట్రేడ్



యూనియన్లను గుర్తించాలని) కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతినివ్వాలని కోరుతూ కార్మికవర్గం విప్లవ శంఖం పూరించింది.
ఆ పోరాట జ్వాలలు బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు, అమెరికాలోని మిగతా ప్రాంతాలకు వ్యాపించాయి. 1818లో ఇంగ్లాండులోని స్టాల్‌పోర్టు పట్టణంలో బట్టల ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు సమ్మె ప్రారంభించారు. ప్రపంచ పరిశ్రమలకు ప్రసిద్ధిచెందిన లయాన్స్ పట్టణంలో 1831-1834లలో కార్మికులు తిరుగుబాటు చేశారు. ఆపై 1848లో ప్యారిస్‌లో కూడా పోరాటాలు జరిగాయి. అదే సమయంలో జర్మనీ, ఆస్ట్రేలియాలోనూ కార్మికుల తిరుగుబాటు చేశారు. ఆపై 1848లో ప్యారిస్‌లో కూడా సమ్మెలు జరిగాయి. జర్మనీ, అస్ట్రేలియాలోనూ కార్మికుల తిరుగుబాట్లు జరిగాయి. 1886మే1 అమెరికాలోని చికాగోలో 18 గంటల పనివిధానం వ్యతిరేకిస్తూ 8 గంటల పని విధానం ప్రవేశపెట్టాలని కోరుతూ పోరాటానికి దిగారు. ఆ ఉద్యమంలో అనేకమంది కార్మికులు అమరులై తమ హక్కును సాధించుకున్నారు. వారి స్ఫూర్తికి గుర్తుగా జరుపుకోనేదే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే. మన దేశంలో మొట్టమొదటి సారి మద్రాసు కేంద్రంగా 1923వ సంవత్సరం మే1వ తేదిన లేబర్ కిసాన్ పార్టీ ఆఫ్ హిందుస్థాన్ అధ్వర్యంలో మే డే



ఉత్సవాలను నిర్వహించారు. అలా మొదలై నేడు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అన్ని దేశాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చిన్న రాముడు ,భారత్ గ్యాస్ మోటార్ కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ ,నాయకులు రామకృష్ణుడు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామకృష్ణుడు, రఘు, గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కౌసర్ బాష, అనేఫ్, మక్బూల్ బాషా, జి రమేష్, రమణారావు అలాగే టిఎన్టిసి పట్టణ నాయకులు దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మెరుగునకు పటిష్ట చర్యలు

**నగరంలో శుభ్రతకు ప్రాధాన్యం త్వరలో 4 వేల డస్ట్‌బిన్‌లు, కార్మికులకు హెల్త్ కిట్లు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శుక్రవారం 10వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించిన ఆయన, బంగారుపేట, రివర్ వ్యూ కాలనీ, కొండారెడ్డి బురుజు పూల బజార్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థకు పారిశుద్ధ్యం మొదటి ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు. త్వరలోనే 4,000 డస్ట్‌బిన్‌ల కొనుగోలు, వాహనాల నిర్వహణ కోసం అవసరమైన సామగ్రి అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి వాహనంలో హానికర వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల కోసం ప్రత్యేక బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పారిశుద్ధ్య సిబ్బందికి



ఆయిల్, సబ్బులు, చెప్పులు వంటి హెల్త్ కిట్లు త్వరలో అందజేస్తామని చెప్పారు.
పారిశుద్ధ్య సిబ్బంది సమిష్టి కృషితో నగరాన్ని శుభ్రంగా ఉంచాలని కమిషనర్ పిలుపునిచ్చారు.
అదేవిధంగా కలెక్టరేట్, ప్రభుత్వాసుపత్రి, సి.క్యాంపు ప్రాంతాల్లోని బస్‌స్టాప్‌లను కూడా ఆయన పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా బస్‌స్టాప్‌ల



అభివృద్ధికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్‌ఈ రమణమూర్తి, డీసీపీ వెంకటరమణ, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు కృష్ణలత, శ్రీనివాసన్, ఏఈ జనార్ధన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సెనేట్‌కు కేఎంసీ నుంచి ముగ్గురు ప్రొఫెసర్లు ఎంపిక

**డా. సింధియా శుభప్రద, డా. బాలేశ్వరి, డా. గంగా జయరాం నియామకం- ప్రిన్సిపాల్ డా. కే. చిట్టి నరసమ్మ అభినందనలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
కర్నూలు మెడికల్ కాలేజ్ (కేఎంసీ)కు గర్వకారణంగా, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ సెనేట్ సభ్యులుగా ముగ్గురు ప్రొఫెసర్లు ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో డా. సింధియా శుభప్రద (ప్రొఫెసర్ & విభాగాధిపతి, కమ్యూనిటీ మెడిసిన్, వైస్ ప్రిన్సిపల్), డా. బాలేశ్వరి (ప్రొఫెసర్ & హెచ్.ఓ.డి, పాథాలజీ), డా. గంగా జయరాం (ప్రొఫెసర్, సర్జరీ విభాగం) ఉన్నారు. వీరు ముగ్గురు మూడు సంవత్సరాలపాటు సెనేట్ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.
సెనేట్ సభ్యులుగా వీరు యూనివర్సిటీలో వైద్య విద్య ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ముఖ్యంగా సిలబస్



రూపకల్పన, బోధన ప్రమాణాల నిర్వహణ వంటి అంశాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ సూచనలను పరిశీలించి, వాటిని తీర్మానాల రూపంలో యూనివర్సిటీ ఆమోదానికి సమర్పించే బాధ్యతలను నిర్వహిస్తారు. ఈ



సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజ్ అడిషనల్ డీఎంఇ & ప్రిన్సిపల్ డా. కే. చిట్టి నరసమ్మ ఎంపికైన ముగ్గురు ప్రొఫెసర్లకు అభినందనలు తెలిపారు. కేఎంసీ నుంచి ముగ్గురు వైద్యులు సెనేట్



సభ్యులుగా ఎంపిక కావడం విశేషమని పేర్కొన్నారు. ఎంపికైన ప్రొఫెసర్లు మాట్లాడుతూ, యూనివర్సిటీ ప్రతిష్టను మరింత పెంచేందుకు, వైద్య విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# 140 వ మే,డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది

**-కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం..**

**ఓర్వకల్ ప్రతినిధి, మే01,(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్ మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 140వ మేడను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి సిపిఐ ఓర్వకల్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగింది కార్యక్రమానికి ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ మునేప్ప ఏఐటీయుసీ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా. వారు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, తెల్ల దొరలను మన దేశంలో నుండి తరిమి కొట్టడంలో అగ్ర భాగాన నిలిచిందని 1920 అక్టోబర్ 31న ముంబై నగరంలో ఆవిర్భవించిందని . 1886 సంవత్సరంలో అమెరికాలో షికాగో లో కార్మికులు 8 గంటల పని దినం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసే సమయంలో అప్పటికే కార్మికులతో 12 గంటల నుండి 15 గంటల వరకు పని చేయించుకునేవారు ఆ పోరాటంలో జరిగిన "హేమార్కెట్ ఘర్షణ" స్మారకార్థం మే -1 ని అంతర్జాతీయ కార్మిక దినోత్సవం గా ప్రకటించారు. ఆనాటి నుండి నేటి వరకు సంఘటిత, సంఘటిత రంగాలలో పనిచేసేటువంటి



కార్మికులు వివిధ రంగాల్లో పనిచేసేటువంటి కార్మికులందరూ కూడా మే డే ను పండుగ వాతావరణం లో జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. అప్పటినుండి పని గంటల నియంత్రణ పేరుతో కార్మికులకు విశ్రాంతి అవసరం అని గుర్తించి ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల వినోదం, ఎనిమిది గంటల విశ్రాంతి అనే సూత్రాన్ని అమలులోకి తెచ్చారు. మే డే కార్మికులకు తాము చేస్తున్నటువంటి శ్రమకు తగిన ఫలితం దక్కాలని పనిచేసే చోట కనీస సౌకర్యాలు ఉండాలని గుర్తుచేస్తుంది.



ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల తీవ్ర అన్యాయం చేస్తున్నారని తక్షణమే నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని మేడే స్ఫూర్తితో భవిష్యత్తులో అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహకారదర్శి సుధాకర్ రైతు సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బాలన్న రాజు సిపిఐ ఉప్పలపాడు గ్రామ లీడర్ రాజు కృష్ణ నాయకులు మనోజ్ తేజ తదితరులు పాల్గొన్నారు

ప్రజా రిపబ్లిక్
శనివారం 2 మే 2026

# డయాలసిస్ బాధితులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్

**ఎంపీడీవో అల్లా బకాస్, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు**



**చిప్పగిరి, మే,1 ( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి నందు డయాలసిస్ బాధితుడికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంపీడీవో అల్లా బకాస్ ,సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు డయాలసిస్ తో బాధపడుతున్న చిప్పగిరి హుస్సేన్ పదివేల రూపాయలు శుక్రవారం అందించారు, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మీద ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించామని తెలుగుదేశం పార్టీ పేదలకు అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి అపర్ణ, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కౌలుకు తీసుకున్న రైతులు కౌలు కార్డులు తీసుకోవాలి

**వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్**



**చిప్పగిరి, మే, 1 (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం బెల్డోన గ్రామం నందు పంట సాగు దారు హక్కు కార్యక్రమం వ్యవసాయ అధికారి శ్రీరామ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కౌలుకు వ్యవసాయం చేస్తున్న రైతన్నలందరూ కౌలు కారుడు సంబంధిత విఆర్వో ద్వారా తీసుకోవాలని దీని వలన ప్రభుత్వ పథకాలు చేయుత ఉంటుందని భూ యజమానులకు ఎటువంటి నష్టం ఉండదని, మరియు ప్రతి రైతు తప్పనిసరిగా రైతు విశిష్ట రిజిస్ట్రేషన్ నెంబర్ కలిగి ఉండాలని ,గ్రామంలో నివాసం లేని వారు సంబంధిత ఆర్ఎస్కే సిబ్బందిని ఫోన్ ద్వారా సంప్రదించి ఓటిపి చెబితే రైతు రిజిస్టర్ సంఖ్య నమోదు చేసుకోవచ్చని, వచ్చే ఖరీఫ్ పంట కాలమునకు కేవలం కార్డులు ఉన్న రైతులకే ఎరువులు, పథకాలు వర్తిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు,

# ఓర్వకల్లు మండలం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల 10వ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ

**565-545-535, మొత్తం 90, 72% శాతం ఉత్తీర్ణత**



V JAYASHANKAR
565/600
1st TOPPER



G VENKATA CHAITANYA
545/600
2nd TOPPER



M SADIYA
535/600
3rd TOPPER

**ఓర్వకల్లు ప్రతినిధి, మే01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**గురువారం రోజు ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో ఓర్వకల్లు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సంవత్సరం పరీక్షలకు హాజరైన 97 మంది విద్యార్థుల్లో 88 మంది ఉత్తీర్ణులై 90.72% ఉత్తీర్ణత శాతం సాధించారు.పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం ద్వారా మండలంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా క్రింది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు,ఎ. జయశంకర్ 565 మార్కులు,+.వెంకట చైతన్య 545 మార్కులువీ. సాదియా 535 మార్కులుఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయి,అని తెలిపారు.ఉపాధ్యాయులు మరియు సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు

# 140వ మేడే కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి







**కల్లూరు ప్రతినిధి, మే01,(రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజున కల్లూరు అర్బన్ :29వ వార్డు ముజఫర్ నగర్ లో ఉన్న ఆ్రాాదీజూ లిక్కర్ గోడౌన్ నందు మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా్ా=ఖజ జిల్లా అధ్యక్షులు కే భీమేశ్వర రెడ్డి, శివ శంకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హాజరై, జెండా ఆవిష్కరించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే శ్రీ కాటసాని రామభూపాల్ రెడ్డి ,అనంతరం లక్ష్మీపురం పరిధిలోని ,వై.యస్.ఆర్ కార్మిక సంఘం, మేడే సందర్భంగా ,భారత్ గ్యాస్ డ్రైవర్స్ & హమాలిస్ యూనియన్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి,ఈ కార్యక్రమంలో 28వ వార్డు మాజీ కార్పొరేటర్ ఇప్పల నారాయణ రెడ్డి,అయ్యప్ప, పాలకొలను రమేష్ , మరియు APSBCL హమాలీ యూనియన్ కార్మికులు మల్లి ఖర్జున ,వలి,బాషా,రామకృష్ణ మరియుభారత్ గ్యాస్ డ్రైవర్స్ & హమాలిస్ తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి ఫలితాలలో మోడల్ స్కూల్ అమ్మాయిలదే పై చేయి










**బేతంచెర్ల ప్రతినిధి,**
**మే 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థుల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు మంచి ప్రతిభను చాటారని ప్రిన్సిపాల్ టీ.మరియా దాస్ గురువారం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ... జి.సుచిత్ర 562 మార్కులు,కే.నికిత వర్ష 557 మార్కులు, బి.మధులత 556 మార్కులతో పాఠశాల ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించారని ఆయన తెలియజేశారు.మంచి ప్రతిభ కనబరచిన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.


# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎం జె పి స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**- వరుసగా రెండుసార్లు మండల ఫస్ట్, మరియు మండల సెకండ్**

**- మొత్తం 94.7 శాతం ఉత్తీర్ణత**







**బేతంచెర్ల ప్రతినిధి, మే 01,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బేతంచర్ల మండలం గోరుమానుకొండ గ్రామ సమీపంలో ఉన్న ఎం జె పి ఏ బీసీ డబ్ల్యూ ఆర్ స్కూల్ & జూనియర్ కాలేజ్ ( బాయ్స్ ) విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రామ మోహన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ. అఖి 580/600, అజయ్ కుమార్ 579/600, బాబి 573/600 మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థుల మార్కుల కంటే , మా స్కూల్ విద్యార్థులు వరుసగా రెండుసార్లు మండల టాపర్ మరియు ఇప్పుడు మండల సెకండ్ గా మా స్కూల్ విద్యార్థులు నిలిచినట్లు ఆయన తెలిపారు. అందుకుగాను ఉపాధ్యాయులు గుప్తా, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ జి. వీరాంజనేయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బేతంచర్ల మండల టాపర్ రవితేజష్ 587/600, మార్కులు



**బేతంచెర్ల ప్రతినిధి,మే 01,(రిపబ్లిక్ న్యూస్)**
పదో తరగతి పరీక్ష ఫలితాలలో బేతంచెర్ల మండల టాపర్ గా ఆర్ఎస్ రంగాపురం గ్రామానికి చెందిన రవితేజష్ నిలిచాడు.మండలంలో ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలో చదివిన విద్యార్థుల కంటే, బేతంచర్ల శ్రీ నారాయణ స్కూల్ లో చదివిన విద్యార్థి పబ్బిశెట్టి.రవితేజష్ 587/600 మార్కులు సాధించి మండల టాపరుగా నిలిచాడు. ఈ విద్యార్థికి తల్లిదండ్రులు రంగస్వామి, రమ్యశ్రీ మరియు ఉపాధ్యాయులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యం

**శ్రీ సత్య సాయి (కొత్తచెరువు) మే 01,(రిపబ్లిక్ న్యూస్):**
యశోద స్కూల్ విద్యార్థి సాకే ఉదయ్ పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువులోని విజయనగర్ కాలనీకి చెందిన సాకే ఉదయ్ 600కు గాను 544 మార్కులు సాధించి ప్రతిభ చాటాడు. అతని విజయాన్ని పురస్కరించుకుని విజయనగర్ కాలనీ యువత ఆధ్వర్యంలో శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థి సాకే ఉదయ్‌ను కాలనీ వాసులు ఘనంగా అభినందించారు. అనంతరం విద్యార్థికి శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తపరిచారు.





**ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత వల్లే విజయం**
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయ్ సాధించిన విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్య ద్వారా ఎదుగుదల సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.విద్యార్థి తల్లిదండ్రులు సాకే చెన్నకేశవులు, లీలావతి తమ కుమారుడి విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. యశోద పాఠశాలలో చదువుతున్న ఉదయ్‌కు ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత వల్లే ఈ విజయాన్ని సాధించగలిగాడని తెలిపారు. సాకే ఉదయ్ భవిష్యత్తులో ఉన్నత విద్యలో మరింత ప్రతిభ చూపాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, రవి, గణేష్, శ్రీనివాసులు, శ్రీనాథ్, భరత్, నాగలక్ష్మి, అమరావతి, జయమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన సాధన శ్రీ



**శ్రీ సత్యసాయి (కదిరి) ఎడ్యుకేషన్, మే 01,(రిపబ్లిక్ న్యూస్):**
పట్టుదలతో చదివితే విజయం సాధ్యమని నిరూపించింది కదిరిలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని దుంగవత్ సాధన శ్రీ. తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఆమె 600 మార్కులకు గాను 561 మార్కులు సాధించి ప్రతిభ చాటింది.శ్రీ సత్య సాయి జిల్లా ముదిగుబ్బ మండలం చెంచుగారిపల్లి తండాకు చెందిన దుంగవత్ చక్రి నాయక్, చిన్నమ్మ దంపతుల కుమార్తె అయిన సాధన శ్రీ కదిరి జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో విద్యనభ్యసించింది. తండ్రి ఉపాధి కోసం శ్రమిస్తుండగా, తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఈ పరిస్థితుల్లోనూ సాధన శ్రీ కష్టపడి చదివి ఉత్తమ ఫలితం సాధించడం విశేషం.ఆమె విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం), ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.గ్రామస్థులు, బంధువులు కూడా సాధన శ్రీ విజయాన్ని ప్రశంసిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

**మానవత్వం చాటిన మహబూబ్ బాషా బృందం**



**రిపబ్లిక్ క్రైమ్, మే 01,అనంతపురం**
అనంతపురం నగరంలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం విషాదాంతమైంది. కళ్యాణదుర్గం రోడ్డులోని ఇంటర్ కాలేజ్ సమీపంలో ఈ నెల 24వ తేదీన జరిగిన ప్రమాదంలో గాయపడిన రాజా రంగారెడ్డి (46) ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. అతనికి బంధువులు ఎవరూ లేకపోవడంతో మృతదేహం అనాథగా మారింది.ఈ విషయాన్ని కురుగుంట నారాయణస్వామి, ఐఎంఎం మహబూబ్ బాషాకు ఫోన్ ద్వారా తెలియజేశారు. సమాచారం అందుకున్న వెంటనే మహబూబ్ బాషా ఆసుపత్రికి చేరుకుని బాధ్యత తీసుకున్నారు. శుక్రవారం పోస్టుమార్టం పూర్తి చేసిన అనంతరం ఆసుపత్రి సిబ్బంది మృతదేహాన్ని మహబూబ్ బాషా బృందానికి అప్పగించారు.అనంతరం జేఎన్టీయూ సమీపంలోని హిందూ స్మశానవాటికలో మహబూబ్ బాషా పెద్ద కుమారుడు అబ్దుల్ రజాక్, వన్నూరు బాషా కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నారాయణస్వామి, వెంకటేష్, పవన్, శ్రీనివాసులు తదితరులు ఆర్థిక సహాయం అందించారు.శుక్రవారం నమాజ్ కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ, మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి అనాథ మృతదేహానికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించిన మహబూబ్ బాషాను స్థానికులు అభినందించారు. "మహబూబ్ బాషా ఉన్నచోట మానవత్వం ఉంటుంది" అంటూ పలువురు ప్రశంసలు కురిపించారు.

# బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డికి ఉద్యోగుల ఘన సన్మానం




**అనంతపురం సంక్షేమం, మే 01,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో ఉద్యోగుల చిరకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ సమస్యకు పరిష్కారం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డికి ఉద్యోగులు ఘన సన్మానం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ఉద్యోగుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.వేతన సవరణ అమలుతో అన్ని గ్రేడ్ల ఉద్యోగులకు ప్రయోజనం చేకూరడంతో ఉద్యోగుల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ చారిత్రాత్మక ఒప్పందం బ్యాంకు చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. చైర్మన్ కేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

**అన్ని పోస్టులను పారదర్శకంగా త్వరలోనే భర్తీ చేస్తాం**

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమంపై కీలక హామీలు ఇచ్చారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను పారదర్శకంగా పదోన్నతుల ద్వారా త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు. వన్‌టైమ్ సెటిల్మెంట్ (ఓటీఎస్) పథకం ద్వారా మొండి బకాయిలను వసూలు చేసి బ్యాంకు ఆర్థిక పరిస్థితిని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.రైతులు, గ్రామీణ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. "ఇది కేవలం జీతాల పెంపు మాత్రమే కాదు.. మా కష్టానికి లభించిన గౌరవం" అని పలువురు ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# కనుమరుగవుతున్న వక్ఫ్ ఆస్తులు

# కాపాడేదెవరు..?




## కర్నూలులో వంద కోట్ల భూమి కబ్జా ఆరోపణలు

**చట్టపరమైన అవకాశాలు వృథా -అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అనుమానాలు**

**వంద కోట్ల విలువైన భూమి ఆక్రమణల బారిన వివాదాస్పద స్థలంలో శరవేగంగా నిర్మాణాలు**

**వక్ఫ్ ఇన్స్పెక్టర్ తప్పుడు ఫిర్యాదు. కేసు కొట్టివేత - అధికారుల నిర్లక్ష్యం పై తీవ్ర అనుమానాలు**

**ముస్లిం మైనార్టీల ఆందోళన.. కఠిన చర్యలకు డిమాండ్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
కర్నూలు నగరంలో వక్ఫ్ ఆస్తుల పరిరక్షణపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుంకేసుల రహదారిలోని సర్వే నంబరు 62లో అబ్దుల్ వహాబ్ గుంబజ్‌కు చెందిన సుమారు 5.32 ఎకరాల భూమి చుట్టూ నెలకొన్న పరిణామాలు కేవలం ఆక్రమణల కథగా కాకుండా, వ్యవస్థల వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం, మరియు అనుమానాస్పద చర్యల సమ్మేళనంగా మారాయి.

### ఆస్తి విలువ ఆక్రమణల వేగం

ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఒక్క సెంట్‌కు రూ.2025 లక్షల వరకు ధర ఉన్న ఈ ప్రదేశంలో ప్రైవేట్ వ్యక్తులు అనుమానాస్పదంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని, మున్సిపల్ అనుమతులు లేకుండా భారీ కట్టడాలు నిర్మించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### ఇంత విలువైన ఆస్తిలో నిర్మాణాలు జరుగుతుంటే, సంబంధిత శాఖలు ఎందుకు స్పందించలేదు?

చట్టం ఇచ్చిన అవకాశండ వినియోగించని అధికారులు 2009లో వక్ఫ్ ఆస్తిగా ప్రకటించిన ఈ భూమిపై గెజిట్ రద్దైనప్పటికీ, 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం మళ్లీ విచారణ చేసి నమోదు చేసుకునే అవకాశం 2023 మే 3న లభించింది.

స్థానిక స్థాయిలో విచారణ పూర్తయి నివేదిక వెళ్లినప్పటికీ,అమరావతి వక్ఫ్ బోర్డు స్థాయిలో ఫైల్ రెండు సంవత్సరాలు పెండింగ్‌లో ఉండటం
ఈ వ్యవహారంలో కీలక మలుపుగా మారింది.
2025 ఏప్రిల్ 1తో ఆ చట్టపరమైన అవకాశం పూర్తిగా ముగిసిపోయింది.ఇది సాధారణ ఆలస ్యం కాదుడ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యమా అనే అనుమానం బలపడుతోంది.

### తప్పుడు కేసు వ్యూహం చట్టాన్ని మలిచిన ఆట?

చట్టపరమైన అవకాశాలు కోల్పోయిన తర్వాత, వక్ఫ్ ఇన్స్పెక్టర్ తప్పుడు సమాచారం ఇచ్చి 2025లో కేసు నమోదు చేయించడం కొత్త వివాదానికి దారితీసింది.
ఇప్పటికే ముగిసిన కోర్టు కేసులను పెండింగ్‌లో ఉన్నట్లుగా చూపించడం ద్వారా:
ఎఫ్ఐఆర్ నమోదుతర్వాత దర్యాప్తులో మార్పులు
చివరకు 2026 ఫిబ్రవరి 4న కేసు కొట్టివేత
ఈ మొత్తం ప్రక్రియ ఒక వ్యూహాత్మక చర్యగా జరిగిందా?దీనివల్ల ఆక్రమణదారులకు "చట్టపరమైన రక్షణ" లభించిందా?న్యాయ నిపుణుల అభిప్రాయం ఇదే దిశగా ఉంది.

### పర్యవేక్షణలో పెద్ద లోపం

జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు లేకపోవడం, సంబంధిత అధికారులపై వివరణ కోరకపోవడం గమనార్హం.
ప్రధాన సందేహం:
అధికారుల మధ్య కుమ్మక్కు ఉందా?
లేక వ్యవస్థ పూర్తిగా విఫలమైందా?

### విస్తృత సమస్య ఒక్క స్థలం కాదు

సర్వే నంబరు 62 మాత్రమే కాకుండా
పుల్లారెడ్డి కళాశాల సమీపం, కల్లూరు ప్రాంతం
ఇలాంటివి మరెన్నో వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.
కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఉన్న సుమారు 45 వేల ఎకరాల వక్ఫ్ భూమిలో 7090% వరకు ఆక్రమణల బారిన పడ్డాయన్న అంచనాలు పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి.

### సిబ్బంది కొరత వ్యవస్థ బలహీనత

ఇంత పెద్ద మొత్తంలో ఆస్తులు ఉండగా
పర్యవేక్షణకు కేవలం కొద్దిమంది సిబ్బందే ఉండటం
ఇది ఆక్రమణలకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు.

### మైనార్టీల ఆవేదన ఆందోళన హెచ్చరిక

ముస్లిం మైనార్టీలు ఈ పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వారి ప్రధాన డిమాండ్లు:
ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు
ఆక్రమణల తొలగింపు
బాధ్యులపై కఠిన చర్యలు
కర్నూలులో వక్ఫ్ ప్రాంతీయ కార్యాలయం
చర్యలు లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని స్పష్టం చేస్తున్నారు.ఈ ఘటన కేవలం ఒక భూమి ఆక్రమణ కథ కాదుఇది వ్యవస్థల వైఫల్యానికి ప్రతిబింబంచట్టపరమైన అవకాశాలను వృథా చేసిన నిర్లక్ష్యం
అనుమానాస్పద అధికార వ్యవహారాల సంకేతం
వందల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులు కళ్లముందే కబ్జా అవుతుంటే,
"కాపాడేదెవరు?" అన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం కనిపించడం లేదు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పారదర్శక విచారణ చేపట్టకపోతే,ఈ వివాదం మరింత పెద్ద ఉద్యమంగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# పకడ్బందీగా జనగణన

## సహకరించాలని తహశీల్దార్ ప్రజలకు విజ్ఞప్తి

**బండి ఆత్మకూరు, మే 01, ( రిపబ్లిక్ న్యూస్) :**
జనగణనతో సంక్షేమ పథకాలు ఆగిపోవని బండి ఆత్మకూరు తహశీల్దార్ పద్మావతమ్మ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రం బండి ఆత్మకూరులోజనగణన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జనగణన జనాభా లెక్కల సేకరణ ప్రక్రియపై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ఈవివరాల వల్ల సంక్షేమ పథకాలు నిలిచిపోతాయనేది కేవలం అపోహ మాత్రమేనని ఆమె వివరించారు.జనా గణనలో ప్రతి ఒక్కరూ వివరాలు ఇవ్వడం వల్ల రేషన్ కార్డులు, పింఛన్లు లేదా ప్రభుత్వ లబ్ధిదారుల ఎంపికకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ప్రభుత్వ పథకాలు ఆగిపోవనీ తహశీల్దార్ హామీ ఇచ్చారు.జనగణన ద్వారా సేకరించిన వివరాలు దేశాభివృద్ధికి, భవిష్యత్తు ప్రణాళికల



రూపకల్పనతో పాటు ప్రజల్లో ఎవరికి ఎలాంటి అవసరాలు ఉన్నాయో తెలుసుకోవడానికి దోహదపడతాయాని అన్నారు. ప్రజలు ఇచ్చే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని జనగణనకు ప్రజలకు సహకరించాలని కోరారు.వీరి వెంట ఇంచార్జ్ డిటి శ్రీనివాసులు,జూనియర్ అసిస్టెంట్ శ్యామ్ వీఆర్వోలు నాగార్జున,రవీంద్ర సచివాలయ సిబ్బంది శ్రీదివ్య, రుక్సాన టిడిపి నాయకులు పాల సుబ్బారెడ్డి,మధు తదితరులు పాల్గొన్నారు.

### 33 ప్రశ్నలతో డిజిటల్ గణన ప్రక్రియ

మండల వ్యాప్తంగా మే నెల చివరి వరకు డిజిటల్ గణన ప్రక్రియ కొనసాగుతుందని బండిఆత్మకూరు తహశీల్దార్ మరియు జనగణన ఛార్జ్ అధికారి పద్మావతమ్మ తెలిపారు.డిజిటల్ జనగణన కోసం మండల వ్యాప్తంగా 83 మంది ఎన్యూమరేటర్లు,14 మంది సూపర్వైజర్లను నియమించినట్లు తెలిపారు. 33 ప్రశ్నలతో డిజిటల్ గణన నమోదు ప్రక్రియ జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. అందులో భవనాలు మెటీరియల్స్ వివరాలు ఫ్లోరింగ్, వాల్, రూఫ్, విద్యుత్ సౌకర్యాలు వంటివి ఉన్నాయా అన్నది గమనిస్తారు. అలాగే మొబైల్ ఫోన్స్, టీవీలు, రేడియోలు సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇంటర్‌నెట్ సౌకర్యం వంటివి నమోదు చేస్తారు. ద్విచక్రవాహనాలు, కార్లు ఇతర వాహనాలతో పాటు తృణ ధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వాడకం, వంటగది సౌకర్యాలు, వంటకు వినియోగించే ఇంధనం వివరాలు సేకరిస్తారు. ఒకవేళ ఇంటి నంబర్లు లేకపోతే జనగణన ప్రక్రియ కింద ప్రత్యేక నంబర్లు వేసి ఇళ్ల జాబితాలో చేర్చాలనే మార్గదర్శకాలు ఉన్నాయి.ప్రజలు డిజిటల్ జనగణన కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి సహకరించాలని తహశీల్దార్ తెలిపారు.

# పదిలో ఆనంద జ్యోతి సరికొత్త రికార్డు

**అనంతపురం (తాడిపత్రి) ఎడ్యుకేషన్, మే 01,(రిపబ్లిక్ న్యూస్):**



పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఆనంద జ్యోతి సరికొత్త రికార్డును సృష్టించింది. పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆడపిల్లలు అద్భుతాలు సృష్టించగలరని కొండేపల్లి గ్రామానికి చెందిన ఆనంద జ్యోతి నిరూపించింది. తాజాగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ఆమె 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం కొండేపల్లి గ్రామానికి చెందిన ఆనంద జ్యోతి తల్లిదండ్రులు సుబ్బరాయుడు, సుశీలమ్మ సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. సుబ్బరాయుడు ఆర్‌డీటీ సంస్థలో మెడికల్ విభాగంలో ఉద్యోగం చేస్తుండగా, సుశీలమ్మ గృహిణిగా ఉంటూ కుమార్తె చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, విద్యపై రాజీపడకుండా ప్రోత్సహించడంతోనే ఈ విజయాన్ని సాధించగలిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కుమార్తె ఆనంద జ్యోతిని అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ వైద్యురాలిగా సేవలందించాలని ఆనంద జ్యోతి లక్ష్యంగా పెట్టుకుంది. ఆమె సంకల్పం సాకారం కావాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యలు అభ్యసించి మంచి స్థాయికి ఎదిగి కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

## తిమ్మాపురంలో ఈనెల 13 న ధ్వజస్తంభ మేఖలాలు పునఃప్రతిష్ట

**మహానంది, మే 01, (రిపబ్లిక్ న్యూస్):-**
మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని శివ రామాలయంలో ఆలయ ధ్వజస్తంభాల పునఃప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శుక్రవారం రామాలయంలో గ్రామ పొలిమేర రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ధ్వజస్తంభ (మేఖాలాలు) పునఃప్రతిష్ట పైసమావేశం నిర్వహించారు.ఈనెల మే 11,12,13 వ తేదీలలో పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.13వ తేదీ ధ్వజస్తంభ పునఃప్రతిష్ట ప్రధాన కార్యక్రమం ఉంటుందన్నారు.



# కర్నూలులో ఘనంగా మేడే వేడుకలు

## కార్మికుల హక్కులపై అవగాహన ఈ-శ్రమ్ కార్డు పొందాలని సూచన





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా కర్నూలులో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో కోల్స్ కాలేజ్ ఎదురుగల సర్కిల్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ, వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం నల్సా అమలు చేస్తున్న పథకాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పించారు. ఈ పథకాల ద్వారా కార్మికులు తమ సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.అలాగే కార్మికులు తప్పనిసరిగా ఇ-శ్రమ్ కార్డ్ ఇండియా పొందాలని సూచించారు. ఈ కార్డు ద్వారా ప్రభుత్వం అందించే సామాజిక భద్రత, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల ప్రమాద బీమా ఉచితంగా లభిస్తుందని తెలిపారు.కార్మికులకు చట్టపరమైన సమస్యలు ఉంటే లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నంబర్ 15100కు కాల్ చేసి ఉచిత సహాయం పొందవచ్చని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, ప్రధాన కార్యదర్శి ఆనందం, కర్నూలు నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేంద్రప్రసాద్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ సునీల్, సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దుకాణ, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన గీత

**అనంతపురం ఎడ్యుకేషన్ , మే 01,( రిపబ్లిక్ న్యూస్ ):**



పదవ తరగతి ఫలితాలలో గీత అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనపరచింది.అనంతపురం జిల్లా గార్లదిన్న గ్రామానికి చెందిన ఓబులేసు, చంద్రకళ దంపతుల కుమార్తె జీ. గీత పదో తరగతి పరీక్షల్లో 553/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అనంతపురంలోని సెయింట్ మేరీ తెలుగు మీడియం బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన గీత పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి కుటుంబానికి గర్వకారణంగా నిలిచింది. పేద కుటుంబానికి చెందిన గీత తండ్రి పెయింటింగ్ పనులు చేస్తుండగా, తల్లి కార్మికురాలిగా జీవనం సాగిస్తోంది. స్వస్థలం బుక్కరాయసముద్రం మండలం అయినప్పటికీ, కుమార్తె విద్య కోసం అనంతపురానికి వచ్చి కష్టపడుతూ చదివించారు. వారి త్యాగానికి తగ్గ ఫలితంగా గీత అత్యుత్తమ మార్కులు సాధించింది.విద్యార్థిని సాధించిన విజయంపై పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్




**మల్లాపూర్ మే 1 (రిపబ్లిక్ న్యూస్)**మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, విడిసి చైర్మన్ అద్వాల మల్లేష్, వైస్ చైర్మన్ మైలారపు లక్ష్మీ నర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ గురిజెలా గంగారెడ్డి, దీటీం గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజుకుమార్, నాయకులు గురిజెలా నర్సయ్య, శ్రీరాముల సురేష్, నర్సయ్య,రాజారెడ్డి, లింగారెడ్డి మరియు వార్డ్ సభ్యులు, మహిళలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు




**మల్లాపూర్ మే 1 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ శివారులో గూడ్స్ ఆటో నంబర్ యా -02-ఖదీ-7388 వాహనం అతి వేగంగా వెళ్తూ అదుపుతప్పి చెట్టును డీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహన డ్రైవర్ వాసం మురళికి తీవ్రగాయాలైనాయి. వాసం మురళి నివాసం శ్రీరాములపల్లి గ్రామం గొల్లపల్లి మండలం.తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడిని స్థానికులు హుటాహుటిన అంబులెన్స్ లో జగిత్యాల దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# మొక్కజొన్న పంట దగ్ధం

## రైతును పరామర్శించిన ఎమ్మెల్యే

**మల్లాపూర్ మే 1 (రిపబ్లిక్ న్యూస్)**

మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ శివారులో నిన్న షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కలసాని రాజన్న అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంట దగ్ధమైంది.విషయం తెలుసుకున్న కోరుట్ల ఎమ్మెల్యే డా" కల్వకుంట్ల సంజయ్ బాధిత రైతును పరామర్శించారు. బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉపసర్పంచ్ గనవేని నందిని మల్లేష్,నాయకులు తోట శ్రీనివాస్, సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతులు సురకంటి తిరుపతి రెడ్డి, నిమ్మల భూమరెడ్డి, కాటిపల్లి నారాయణ మరియు ఇతర రైతులు, తదితరులు పాల్గొన్నారు.




# చౌడేపల్లిలో ఘనంగా మేడే

**చౌడేపల్లి ప్రతినిధి మే 01 రిపబ్లిక్ న్యూస్**

మండల కేంద్రమైన చౌడేపల్లిలో మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు సిపిఎం సిఐటియు కెవిపిఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఎర్రజండాలను చేత పట్టుకొని ఒకరినొకరు మే డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు స్థానిక బస్టాండ్లో ఎర్రజెండాను ఎగురవేశారు డప్పులు వాయిద్యాలతో ప్రశాంత్ నుంచి చౌడేపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు డాక్టర్ చంద్ర మేడే యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వాసు, సిపిఎం ,సిఐటియు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



# మేడే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటమే మార్గం

### మే డే స్ఫూర్తితో ఎనిమిది గంటల పని దినానికై ఉద్యమిద్దాం -సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరిలి

**ఆందోల్ ప్రతినిధి మే1( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

140 సంవత్సరాల క్రితం అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కల్పించాలని కార్మికులు పెట్టుబడిదారుల శ్రమదోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. ఆ పోరాట ఫలితంగానే ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక న్యూ బస్టాండ్ దగ్గర ఉన్న పార్టీ జెండాను ఆయన ఎగురవేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూలి1886 మే 1న జరిగిన ఈ పోరాటాన్ని ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గ పోరాట దినంగా గుర్తిస్తూ International Workers» Day గా



పాటిస్తున్నారు. ఆ ఉద్యమంలో ఎనిమిది మంది కార్మిక నాయకులు తమ ప్రాణాలను అర్పించగా, వారి త్యాగాల ఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం అమలవుతోంది.ఆ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడు కార్మిక వర్గంపై పెరుగుతున్న పనిభారం, పని గంటల పెంపు, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.భారతదేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని, 12 గంటల పని దినాలను తీసుకురావడం దుర్మార్గమైన విధానమని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం ద్వారా కార్మికులపై మరింత శ్రమదోపిడీ పెరుగుతుందని తెలిపారు.పనిగంటల పెంపు, సమ్మె హక్కు హరించడం, తక్కువ వేతనాలతో పని చేయించడం వంటి చర్యల ద్వారా కార్మికులపై ఒత్తిడి పెరుగుతోందని, ఈ పరిస్థితుల్లో కార్మికులు, కర్షకులు, సామాజిక ప్రజా సంఘాలు కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుర్గయ్య లకం మధుకర్ శేఖర్ రాజు మల్లేశం వీరేశం సుధాకర్ విట్టల్ రాజేష్ మల్లేశం రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కార్మిక దినోత్సవం

**అనంతపురం అర్బన్ , మే 01,(రిపబ్లిక్ న్యూస్ ):**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి.వివిధ మండలాల్లో జెండా ఆవిష్కరణలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో మున్సిపల్ కార్యాలయం నుంచి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్మిక దినోత్సవ సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు నినాదాలతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులపై దాడులు**

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ మేడే కేవలం జ్ఞాపక దినం కాదని, కార్మిక పోరాటాల ప్రతీక అని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మిక హక్కులపై దాడులు




పెరిగాయని విమర్శించారు. దశాబ్దాల పోరాటంతో సాధించిన కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.కార్మికుల రక్షణకోసం కాకుండా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం ఈ కోడ్స్ తీసుకొచ్చారని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని, పరిశ్రమల ప్రాంతాల్లో ఆగ్రహం తీవ్రరూపం దాల్చుతోందని తెలిపారు.

కనీస వేతనాలు అమలు చేయకపోవడం, స్కీం వర్కర్లను తక్కువ జీతాలతో పనిచేయించడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని అన్నారు.

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మతం, కులం పేర్లతో కార్మికులను విభజించే ప్రయత్నాలను ఖండిస్తూ ఐక్యతతో పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు




ముత్తుజ, గోపాల్, ఎన్టీఆర్ శ్రీనివాసులు, నాగభూషణం, వెంకట్ నారాయణ, తిరుమలేష్, ఎర్రిస్వామి, లక్ష్మీనరసమ్మ, వరలక్ష్మి, నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం





**గుత్తి మే 01 (రిపబ్లిక్ న్యూస్)**

గుత్తి పట్టణంలోని ఏఐటీయూసీ ఆటో యూనియన్ రైతు కూలి సంఘం బేల్దారి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే, శ్రమజీవుల పోరాటాలు, విజయాలను స్మరించుకునే రోజు. 1886లో అమెరికాలోని చికాగోలో కార్మికులు 8 గంటల పని విధానం కోసం జరిపిన పోరాటం (హేమార్కెట్ వ్యవహారం) ఫలితంగా ఈ దినోత్సవం మొదలైంది. శ్రమదోపిడీని నిరసిస్తూ, కార్మిక హక్కుల సాధనకు ఇది ప్రతీక.మేడే హక్కుల గుర్తింపు 8 గంటల పని, సరైన వేతనాలు మరియు మెరుగైన పని పరిస్థితులను గుర్తుచేసుకోవడం.కార్మికుల గౌరవం: సమాజ నిర్మాణంలో కార్మికులు, కర్షకుల పాత్రను గుర్తించి, వారిని సన్మానించడం.పోరాట స్ఫూర్తి: ప్రపంచవ్యాప్తంగా కార్మిక సంఘాలు ర్యాలీలు, సభలు నిర్వహించి తమ హక్కులను డిమాండ్.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామదాసు రామంజి సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు యాదవ్ రైతు కూలీ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు సీనియర్ నాయకులు. రమేష్ మండల సహకార దర్శి వెంకట్ రాముడు మధుసూదన్ రావు భాష షఫీ రామకృష్ణ బేల్దారి సంఘం ప్రెసిడెంట్ రమణ మాజీ ప్రెసిడెంట్ రమణ మునేష్ లడ్డు రాము శేఖర్ రెడ్డి వెంకట్ రాముడు రఫీ చంద్ర పవన్ కుమార్ యాదవ్ సీనా లాలు బేల్దారి సంఘం కార్మికులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే మార్గం

## రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి

**అనంతపురం అర్బన్, మే 01,(రిపబ్లిక్ న్యూస్):**

ఎందరో ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న కార్మికు చట్టాలను హక్కులను సాధించుకోవడానికి సమస్యలు పరిష్కరించడానికి కార్మికులు కర్షకులు శ్రామికులు ఐక్యంగా పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్మికుల పండుగ మే డే వేడుకలు సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ కేంద్రాలు మండల కేంద్రాలు గ్రామ స్థాయిలో సిపిఎం సిఐటియు జెండాలను ఎగురవేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో సిపిఎం నగర కార్యదర్శి వి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మేడే వేడుకలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సిపిఎం జెండాను



ఎగరవేసి నివాళులు అర్పించారు. మల్లు స్వరాజ్యం కాలనీలో నిర్వహించిన మేడే వేడుకల్లో ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు రక్షణగా ఉన్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి లేబర్ కోడ్ లు తీసుకొచ్చి కార్మికులోకానికి తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేబర్ కోడ్లను దేశవ్యాప్తంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ ఏకపక్షంగా కేంద్రం ముందుగా అమలు చేయడానికి పూనుకుందని ప్రభుత్వ చర్యలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. లేబర్ కార్డులో అమలు జరిగితే కార్మికులు అనేక హక్కులు కోల్పోతారని మొరపెట్టుకుంటున్న కేంద్రం వినే పరిస్థితి లేదని ఇది చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. స్కీం వర్కర్లు కాంటాక్ట్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేందుకే లేబర్ కోడ్ ల ను తీసుకొచ్చిందని కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి పూనుకుందన్నారు. కార్మికులు కర్షకులు ఐక్యమై ప్రభుత్వ చర్యలను తిప్పి కొట్టాలని అన్నారు. శ్రమను నిలువు దోపిడీ చేయడానికి పాలకొల్లు చేస్తున్న తిప్పి కొట్టడానికి పోరాటాలే మార్గమని ఆ దిశగా కార్మికులకం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సిపిఎం నగర కార్యదర్శి వి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఇందిరానగర్ లోని సిపిఎం కార్యాలయం వద్ద మేడే వేడుకలు నిర్వహించారు. సిపిఎం జండా ఎగరవేసి నాయకులు నివాళులు అర్పించారు. మల్లేశ్వర్ రాజ్యం కాలనీ, గనే నాయక్, సీతారామేచురి కాలనీ, రంగస్వామి నగర్, పెద్ద ముత్యాలమ్మ కాలనీ, ఆరవ రోడ్డు, నీలిమ సర్కిల్, అరుణోదయ కాలనీ, మహదేవ నగర్, లీలా సుందరయ్య కాలనీ, సిపిఎం కాలనీ, రుద్రంపేట, కొట్టాలా తదితర కాలనీలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర్ ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ నాయకులు ముత్తుజ, కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు వెంకట నారాయణ, మసూద్, ప్రకాష్ , వలి, రాజు, అశ్విని తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**ఇంటింటికీ చేరుతున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు**

**నంద్యాలలో భారీగా పెన్షన్ పంపిణీ - 2.11 లక్షల మందికి లబ్ధి**

**రూ. 92 కోట్ల పెన్షన్లు విడుదల - ఉదయం నుంచే వేగవంతమైన పంపిణీ**

**4,500 మంది సిబ్బందితో ఇంటింటికీ పెన్షన్లు - జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, మే 01 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించే విధంగా కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని 39వ వార్డు పరిధిలో అంజుమన్ స్ట్రీట్, రోజాకుంట ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరిలు కూడా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ, ప్రజల సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, గౌరవప్రదంగా పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేయడం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేకతగా నిలిచిందని, ఈ విధానం వల్ల లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి వద్దకే సేవలు చేరుతున్నాయని మంత్రి వివరించారు. ప్రజల సంక్షేమం కోసం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇక ముందు కూడా సంక్షేమ పథకాల అమలులో మరింత మెరుగుదల తీసుకువచ్చి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,11,468 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 92 కోట్ల పెన్షన్ మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే పంపిణీ ప్రక్రియ ప్రారంభమై, మధ్యాహ్నం సమయానికి దాదాపు 97 శాతం పంపిణీ పూర్తవుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు పెన్షన్ పంపిణీ సమయంలో అందుబాటులో లేకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 1, 2, 3 తేదీల్లో కూడా పెన్షన్ల పంపిణీ కొనసాగుతుందని, మిగిలిన వారు రాబోయే రోజుల్లో తమ పెన్షన్లు పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో సుమారు 4,500 మంది డిస్బర్స్‌మెంట్ సిబ్బంది




ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతోందన్నారు. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెలా ఒకటో తేదీన పెన్షన్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికి సేవలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# అనధికారిక నివాసాల తొలగింపుకు చర్యలు

**శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సమీక్ష**





**నంద్యాల బ్యూరో, మే 01(రిపబ్లిక్ న్యూస్):** శ్రీశైలం ప్రాంతంలోని జలవనరుల శాఖకు చెందిన క్వార్టర్స్ మరియు ఖాళీ స్థలాల్లో ఉన్న అనధికారిక ఆక్రమణలను చట్టపరంగా తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో శ్రీశైలం జలవనరుల శాఖ క్వార్టర్స్‌తో పాటు ఖాళీ స్థలాలపై జరిగిన ఆక్రమణలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వుల మేరకు అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని చట్టపరమైన విధానంలో, పారదర్శకంగా తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చారు. అదేవిధంగా, ఆక్రమణలపై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ భూములు మరియు క్వార్టర్స్‌ను ఆక్రమణల నుండి విముక్తి చేయడం ద్వారా వాటిని అసలు ప్రయోజనాలకు వినియోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో రాము నాయక్, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ, శ్రీశైలం డ్యాం ఎస్ఈ బాలచంద్రారెడ్డి, ల్యాండ్ సర్వే ఏడి శ్రీరామ్, శ్రీశైలం తహసీల్దార్ కె.వి. శ్రీనివాసులు తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మే 3న నీట్ పరీక్షకు కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
మే 3వ తేదీన నిర్వహించనున్న నీట్ (నీట్) యూజీ2026 ప్రవేశ పరీక్షకు సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రులకు సహాయంగా జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో ఆదివారం (మే 3) నిర్వహించనున్న ఈ పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి, అవసరమైన సమాచారాన్ని పొందడానికి ఈ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ల్యాండ్‌లైన్ నంబర్: 08518-277305. పరీక్షార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

# తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నాణ్యమైన, ఆరోగ్యకర ఆహారం అందించాలని నిర్వాహకులకు ఆదేశాలు -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**







**నంద్యాల బ్యూరో, మే 01 (రిపబ్లిక్ న్యూస్ ):**

తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, వినియోగదారులకు అందించే ప్రతి ఆహార పదార్థం నాణ్యతతో ఉండేలా మరియు ఆరోగ్యానికి హానికరం కాని విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్యాంటీన్ నిర్వాహకులను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించిన ఆమె, అక్కడి పరిశుభ్రత మరియు నిర్వహణ విధానాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు క్యాంటీన్ పరిసరాలను పరిశీలించి, వంటగది, భోజనశాల, నిల్వ గదుల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆహార పదార్థాల తయారీ విధానం, వాడుతున్న ముడి సరుకుల నాణ్యత, నిల్వ విధానం వంటి అంశాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. తృప్తి క్యాంటీన్‌లో పరిశుభ్రతను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కచ్చితంగా పాటించాలని, వినియోగదారులకు అందించే ప్రతి ఆహార పదార్థం నాణ్యతతో, ఆరోగ్యానికి హానికరం కాని విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, వంటశాలలో పని చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం, శుభ్రమైన నీటి వినియోగం, సరైన నిల్వ విధానాలు అనుసరించడం వంటి అంశాల్లో నిర్లక్ష్యం లేకుండా ఉండాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకత, పరిశుభ్రత అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. తృప్తి క్యాంటీన్ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మెరుగైన సేవలను అందించాలని కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

# లబ్ధిదారుల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా

**జిల్లాలో మే మాసంలో 2,35,260 మందికి రూ.103.90 కోట్ల పెన్షన్లు పంపిణీ**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 1)**
లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేస్తూ, మే నెలలో జిల్లాలో అర్హులైన 2,35,260 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 103.90 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. శుక్రవారం జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక లేబర్ కాలనీలో ఎద్దుల లక్ష్మమ్మ, సిరివెళ్ల సుబ్బమ్మ, అయ్యపోగు మాదన్నలకు వృద్ధాప్య పెన్షన్, కృష్ణకు వైకల్య పెన్షన్, చింతలపల్లి పరమేశ్వరి, గొల్ల లక్ష్మిలకు వితంతువు పెన్షన్‌లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఆత్మీయంగా మాట్లాడుతూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, వికలాంగుల పట్ల కుటుంబ సభ్యులు చూపుతున్న సేవలను తెలుసుకుంటూ, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని విచారించారు. అలాగే ప్రతి నెలా పెన్షన్లు సమయానికి అందుతున్నాయా అని పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు రావాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ రమణారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జలధార - జలహారతి పనులను వేగవంతం చేయాలి

**నిర్ణీత గడువులో అన్ని పనులు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, మే 01 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లాలో అమలవుతున్న 'జలధార - జలహారతి' కార్యక్రమ పనులను వేగవంతం చేస్తూ, ప్రతీ పనిని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా, జలవనరుల శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార - జలహారతి కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 1,915 పనులకు అనుమతులు మంజూరు చేసామని తెలిపారు. వీటిలో ఇప్పటికే 810 పనులు గ్రౌండ్ అయ్యాయని, ఇంకా ప్రారంభం కాని మిగిలిన పనులను కూడా తక్షణమే గ్రౌండ్ చేసి, వాటి పురోగతిని నిరంతరం నివేదించడం ప్రధాన లక్ష్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటివరకు ఫీల్డ్ విజిట్ చేయని 24,640 పనులలో సుమారు 11,000 పనులు పూర్తయినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిగిలిన పనుల విషయంలో అవసరమైన వాటిని తక్షణం ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అవసరం లేని పనులను 'నాట్ రిక్వైర్డ్'గా గుర్తించాలని సూచించారు. ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే కలెక్టర్ల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని పనుల పురోగతిపై స్పష్టమైన నివేదికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం అమలులో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సూర్యనారాయణ, భూగర్భ జల అధికారి రఘురాం, ఇరిగేషన్ ఎస్ఈ శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పట్టణంలోని హోటళ్లు , ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు , రెస్టారెంట్ల పై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి

**. :- జేఏసీ చైర్మన్ కామ్రేడ్ రామినేని రాజునాయుడు.**

**ఫ్రిజ్ లలో నిల్వఉంచి మరీ మూడురోజులకో నాలుగురోజులకో కస్టమర్లకు అమ్మడం.**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం.**

**రెవెన్యూ అధికారులు , ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి.**

**ఒకే నూనెను పది రకాల పదార్థాలను వినియోగిస్తున్న వైనం.**



**నంద్యాల మే 1(రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల పట్టణంలోని కొన్ని హోటళ్లు , ఫాస్ట్ ఫుడ్ , రెస్టారెంట్ల యాజమాన్యాలు డబ్బు సంపాధనే ధ్యేయంగా ముందుకెళ్తున్నారనీ , హోటళ్లు , రెస్టారెంట్లలో కనీస నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారనీ రాయలసీమ విద్యార్థి , యువజన , ప్రజా సంఘాల జేఏసీ నేతలు అన్నారు.
తక్షణమే నంద్యాలలోని హోటళ్లు , రెస్టారెంట్లు , ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను స్థానిక రెవెన్యూ అధికారులు , ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ నేతలు రామినేని రాజునాయుడు, ఓబులేసు , శేక్ రియాజ్ మాట్లాడుతూ.... హోటళ్లలో , రెస్టారెంట్లలో సరైన శుభ్రత ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ , చికెన్ , మటన్ లాంటి మాంసాహార పదార్థాల్ని ఫ్రిజ్ లో నిల్వఉంచి వాటిని రెండు మూడు రోజుల వరకు వండి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వంట నూనె కూడా ఒక పదార్థానికి వాడి అదే+ నూనెను రకరకాల పదార్థాలకు వాడి ప్రజల ఆరోగ్యాలను , ఆయుస్సును తగ్గిస్తున్నారని , కుల్లిపోయిన కూరగాయలను మరియు నకిలీ చికెన్ మసాలాలు నకిలీ కారంపొడి , డాల్డా ఇలా అనేక రకాలైన నాసిరకం పదార్థాలు వాడుతున్నారని వాపోయారు. వంట రూములను కూడా శుభ్రపరచకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారనీ , బియ్యం కూడా నాణ్యత లేని బియ్యం వండుతూ అనారోగ్యాల పాలుచేస్తున్నారనీ , భోజనాల రేట్లు మాంసాహారాల రేట్లతో అధిక ధరలతో విక్రయిస్తున్నారనీ , నంద్యాలకు నిత్యం వందల గ్రామాల నుండి ప్రజలు వస్తుంటారనీ ఇటువంటి హోటళ్లను గుర్తించామనీ , తక్షణమే వాటిపై అధికారులు , ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com